


ఏర్పాట్లు పూర్తి



సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లు

- కర్నూలులో కీలక అధికారులు, నేతల మకాం
- ప్రధాని పర్యటనపై సమీక్షలు
- విజయవంతం చేసేందుకు సమాలోచనలు
- రేపు శ్రీశైలం, కర్నూలుకు రానున్న ప్రధాని మోదీ
- కర్నూలులో భారీ బహిరంగ సభ

కర్నూలు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ గురువారం కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. వేదికతో పాటు అన్ని రకాల పనులను పూర్తి చేసి మంగళవారం సాయంత్రానికి కేంద్రబలగాలకు వేదికను అప్పగించారు. ఎస్పీజీ బృందం మరోసారి వేదికతో పాటు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించింది. బుధవారం కేంద్ర అధికారులు, బలగాలు, ప్రధాని భద్రతాసిబ్బంది పర్యవేక్షణలో మరోసారి పరిశీలన జరగనుంది.

గురువారం ఉదయం ఢిల్లీ నుంచి ఓర్వకల్లు విమానాశయం చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీశైలం చేరుకుంటారు. శ్రీశైలం చేరుకుని జ్యోతిర్లింగం, శక్తిపీఠం క్షేత్రాలను దర్శించుకుంటారు. మల్లికార్జునస్వామి, భ్రమరాంబికదేవిలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్నూలు నగర శివారున ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా దగ్గర రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో నిర్వహించనున్న జీఎస్టీ-2.0 సంస్కరణలు, ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించే 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు.

మిగతా 6వ పేజీలో



శ్రీశైలంలో కూంబింగ్ బలగాల డ్రెస్‌కోడ్‌లో డీజీపీ హరీష్

పనుల్లో మున్సిపల్ అధికారుల నిమగ్నం

- 1,500 మరుగుదొడ్లు..
- నిరంతరం శ్రమిస్తున్న 200 మంది కార్మికులు
- పర్యవేక్షిస్తున్న 100 మంది అధికారులు, ఉద్యోగులు

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఈ నెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా సభా ప్రాంగణంలో నగరపాలక అధికారులు, సిబ్బంది ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రహదారుల మరమ్మతులు, పార్కింగ్ ప్రదేశాలు, సైన్ బోర్డులు, దీపాల ఏర్పాటు, పారిశుధ్య చర్యలు, మొబైల్ టాయిలెట్లు, హెల్ప్ డెస్క్ ఏర్పాట్లపై పూర్తిస్థాయి చర్యలు తీసుకున్నారు. ఇతర నగరాల నుంచి వచ్చే మున్సిపల్ ఉన్నతాధికారులు, కమిషనర్లు, పారిశుధ్య సిబ్బంది ఇబ్బందులు పడకుండా వసతి, ఆహారం, రవాణా వంటి సౌకర్యాలు సమకూర్చారు. సభా ప్రాంగణంలో సుమారు 1,500 మరుగుదొడ్లు ఏర్పాటుచేశారు. ఇందులో వీవీఐపీలకు 100, సాధారణ ప్రజలకు 1,400 మొబైల్ మరుగుదొడ్లు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి 200 మంది కార్మికులను నియమించారు. రోడ్ల మరమ్మతులు, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటుకు 100 మంది ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు.



తాత్కాలిక మరుగుదొడ్లు

విద్యుత్ స్తంభాలు, లైట్లు.. : ఎస్ఈ ప్రదీప్‌కుమార్



కల్లూరు : నన్నూరు టోల్‌ప్లాజా సమీపంలోని రాగమయూరి వెంచర్‌లో సభాప్రాంగణం, రోడ్డుకిరువైపులా విద్యుత్ స్తంభాలు, కొత్త లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం 22 ట్రాన్స్‌ఫార్మర్లు అందులో 315కేవీ-4, 160కేవీ-18, జనరేటర్లు-19 ఏర్పాటు చేశామన్నారు. మాన్‌సంస్థ కూడా జనరేటర్లను అందుబాటులో ఉంచామని, రూ.3.5 కోట్లతో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఈ స్పష్టం చేశారు.

ఇబ్బందుల్లేకుండా జయప్రదం చేయాలి

- ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష



ప్రధానమంత్రి ఏర్పాట్లపై చర్చిస్తున్న వివిధ శాఖల మంత్రులు

ఓర్వకల్లు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ప్రధాని సభను జయప్రదం చేయాలని మంత్రులు అన్నారు. మంగళవారం నన్నూరు రాగ మయూరి గ్రీన్‌హిల్స్ వద్ద కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ఏర్పాట్లపై మంత్రులు చర్చించారు. వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ ఏర్పాట్లపై సమీక్షించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా వాహనాలు సమకూర్చాలని, భోజనం, నీటి వసతి సకాలంలో అందించాలన్నారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ప్రధానితో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు, డా॥ వైయస్ఆర్ పర్యావరణ భవన్, లేబర్ కాలనీ, బి.ఆర్.కాలనీ, కర్నూలు- 518003, ఫోన్ : 08518-235800, ఈమెయిల్ : rokrnl-ee1@appcb.gov.in

LiFE Lifestyle for Environment

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా ప్రకటన

కర్నూలు జిల్లా,వెల్దుర్తి మండలం, బుక్కపురం గ్రామం, సర్వేనెం.214, బ్లాక్ నెం.1 (ప్రభుత్వ భూమి) నందు మెస్సర్స్ ఇన్ఫినిటీ మినరల్స్ వారిచే ప్రతిపాదించిన 4.5 హెక్టార్ల విస్తీర్ణంలో 13403 టిపిఏల ఉత్పత్తి సామర్థ్యం గల సిలికా శాండ్ మరియు 1,13,930 టిపిఏల ఉత్పత్తి సామర్థ్యం గల క్వార్ట్జైట్ మైనింగ్ కొరకు పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ తేదీ: 15.10.2025న ఉ.11.00 గంటలకు జరుపుటకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారిచే (తేదీ:13.09.2025న ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటన జారీ చేసినట్లుగా) నిర్ణయించడమైనది. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, కర్నూలు వారి ఆదేశముల మేరకు ప్రతిపాదించబడిన ప్రజాభిప్రాయ సేకరణ కొన్ని అనివార్య కారణముల వలన నిరవధికంగా వాయిదా వేయడమైనది.

ప్రదేశం: కర్నూలు
తేది : 14.10.2025

సం/- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కర్నూలు

నేడు సీపీఐ రామకృష్ణ రాక

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సీపీఐ జాతీయ కార్యదర్శివర్గసభ్యుడు రామకృష్ణ బుధవారం కర్నూలు నగరానికి రానున్నట్లు ఆపార్టీ జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాని మోదీ పర్యటనను నిరసిస్తూ ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. రామకృష్ణతో పాటు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు హాజరవుతున్నారని వెల్లడించారు.

సీమ జలసిరి హంద్రీనీవా

- మంత్రి నిమ్మల రామానాయుడు



ఇంజనీర్లతో సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

కర్నూలు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ జలసిరి హంద్రీనీవా ప్రాజెక్టు అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ సీఈ కబీర్‌బాషా ఆధ్వర్యంలో ఆయన చాంబర్‌లో ఉమ్మడి జిల్లా సాగునీటి ప్రాజెక్టుపై సమీక్షించారు. ప్రస్తుతం ఏపీ ప్రాజెక్టుల్లో ఎంత మోతాదులో నీటి నిల్వలున్నాయని, చేపట్టాల్సిన పనులు తదితర వాటిపై చర్చించారు. సకాలంలో హంద్రీనీవా పరిధిలోని 517 చెరువులను నింపాలని ఇంజనీర్లకు సూచించారు. సకాలంలో హంద్రీనీవా విస్తరణ పనులు పూర్తి చేసిన ఇంజనీర్లను అభినందించారు. సీమకు గుండెకాయ లాంటి హంద్రీనీవా పనులపై గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ జలాశయాల్లో 961 టీఎంసీలు నిల్వ ఉన్నాయని పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూ.3,900 కోట్లతో విస్తరణ పనులు పూర్తి చేయడం వల్లే 733 కిలోమీటర్లు దూరంలోని కుప్పంకు కృష్ణా జలాలు తీసుకెళ్లామని గుర్తు చేశారు. సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారుడు వెంకటేశ్వరరావు ఈఎన్‌సీ నరసింహా మూర్తి, సీఈలు కబీర్‌బాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భద్రతపై హోం మంత్రి ఆరా



భద్రతపై పోలీసులతో మాట్లాడుతున్న హోం మంత్రి

కర్నూలు క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత మంగళవారం కర్నూలు వచ్చారు. ఆమెతో పాటు మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా కర్నూలుకు చేరుకున్నారు. నన్నూరు రాగమయూరిలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భద్రతా చర్యలపై ఆరాతీశారు. ఉన్నతాస్థాయి అధికారులతో చర్చించారు. భద్రతా వ్యవస్థల పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, కమ్యూనికేషన్, ప్రజా సౌకర్యాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. డీఐజీ సత్య యేసు బాబు, డీఎస్పీ భావన ఉన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకారం

- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



శ్రీశైలం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళశారం మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆలయం బయట విలేకరులతో మాట్లాడారు. శ్రీశైల క్షేత్రంకు భారత ప్రధాని రావడం మరింత పాశ్యాస్త్యాన్ని పెంచుతుందన్నారు. శ్రీశైల క్షేత్ర ప్రాముఖ్యత తెలుసుకోని ప్రధాని శ్రీశైలం రావడం ఎంతో మంచిదన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 16నెలల్లో దాదాపు 11లక్షల కోట్లు పెట్టుబడి తీసుకురావడం రాబోయే తరాలకు మంచిచేసే విధంగా ఉంటాయన్నారు. ప్రధాన మంత్రి టూర్‌లో ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జడ్జి గారి కోర్టునందు
E.A.No. 221/2025 in E.P. No. 1/2023
O.S.No. 145/2018
1)Sri V. Sanjeevudu (died by LRS P2 and P3)
2)V. Giridhar and another ... Petitioners / D.Hrs.
Sri. K.V. Ramanaiah ...
Respondent /JDR
Notice to the Respondent :
Sri. K.V. Ramanaiah, S/o. K.V. Ramaiah aged about 57 years, Hindu, Respondent of H.No. 49-1-49, Maddur Nagar, Kurnool City పై అర్జీని D.H.r తరుపున వారసులను చేర్చుటను కోరి Under Sec-146 Rule 4 and Section 151 of CPC R/W. Rule 28 of A Civil Rules of Practice ప్రకారము పై అర్జీని దాఖలు చేసియుంటున్నారు. యిందు విషయమై నీకు ఏమైన ఆక్షేపణలున్న యెడల ది. 23-10-2025 న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు నందు హాజరై తెలుపుకొనవలెను. లేనంతట నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును అని తెలియజేయటమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
M.D.V. జోగయ్య శర్మ,
అర్జీదారులపరము అడ్వకేటు, కర్నూలు

ఆదోనిలో వర్షం

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆదోనిలో మంగళవారం రాత్రి 7 గంటలకు అరగంట పాటు వర్షం కురిసింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు విక్రయానికి వచ్చిన పత్తి దిగుబడులు తడిచిపోయాయి. సోమవారం 17 వేల క్వింటాళ్ల పత్తి రావడంతో టీఎంసీ యార్డులో ఉన్న ప్లాట్‌ఫాంలో వ్యాపారులు కొనుగోలు చేసిన పత్తి దిగుబడులను పరిశ్రమలకు తరలించేందుకు ఆలస్యమైంది. అక్కడ స్థలం లేకపోవడంతో వేరుశనగ యార్డులో రైతులు తమ కమీషన్ ఏజెంట్ దుకాణాల ఎదుట ఆరుబయట విక్రయానికి పత్తిని ఉంచారు. దిగుబడులు భారీగా రావడంతో టెండర్ ఆలస్యమై తూకాలు రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో ఒక్కసారిగా వర్షం రావడంతో ఆరు బయట ఉన్న పత్తి దిగుబడులు తడిచాయి.

- తడిచిన పత్తి దిగుబడులు



వర్షానికి పత్తిపై కప్పిన టార్పాలిన్లు

పత్తిని వ్యాపారులు క్వింటానికి రెండు నుంచి నాలుగు కేజీల వరకు బాదు తీసుకున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల తాము నష్ట పోయామని రైతులు వాపోయారు. కొంత మంది టార్పాలిన్లు తెచ్చి పత్తి దిగుబడులపై కప్పి కాపాడుకున్నా తడిచిపోయాయి.

శ్రీశైలంలో డీజీపీ

- ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన హరీశ్‌కుమార్ గుప్తా
- సున్నిపెంటలో హెలీకాప్టర్ల ట్రయల్ రన్
- శ్రీశైలంలో 1,800 మంది పోలీసులు



సున్నిపెంట వద్ద హెలీకాప్టర్ ట్రయల్ రన్

శ్రీశైలం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో గురువారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఏర్పాట్లను పరిశీలించారు. మంగళవారం శ్రీశైలానికి చేరుకున్న డీజీపీ ప్రధాని పర్యటన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సీనియర్ ఐపీఎస్ అధికారులు, ఈగల్ చీఫ్ రవికృష్ణ, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్, తదితర ఐపీఎస్‌లతో ఆయన సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పటిష్ట నిఘా ఉంచినట్లు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వెల్లడించారు.



మాట్లాడుతున్న ఎస్పీ సునీల్ షెరాన్

భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పటికే నల్లమల అడవులను జల్లెడ పట్టామన్నారు. కేంద్ర బలగాలతో కూంబింగ్ చేశామన్నారు. ప్రధాని పర్యటించే హెలిప్యాడ్, రోడ్డు మార్గం, భ్రమరాంబ అతిథిగృహం, శివాజీ స్ఫూర్తికేంద్రం, మల్లన్న ఆలయ పరిసరాలు, సేఫ్ హౌస్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రధాని భద్రతకు సంబంధించిన తీసుకున్న చర్యల గురించి ఆరా తీశారు. ఇదిలా ఉండగా ప్రధాని పర్యటన నేపథ్యంలో సున్నిపెంటకు మంగళవారం హెలీకాప్టర్లతో ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రధాని భద్రతకు సంబంధించిన ప్రత్యేక బలగాలు, అధికారులు ట్రైల్‌ను పరిశీలించారు. డీజీపీ వెంట ఐపీఎస్ అధికారి అధిరాజ్ సింగ్ రాణా, ఏఎస్పీ ఎం.జావళి, ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ తదితరులు ఉన్నారు.

శ్రీశైలంలో 1,800 మంది పోలీసులు: శ్రీశైలంలో ప్రధాని పర్యటనకు సంబంధించి 1,800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పోలీసుల అధికారుల సమీక్షలో ఆయన పలు సూచనలు చేశారు. పోలీసులు, సిబ్బంది, ప్రతి ఒక్కరూ ఐడీ కార్డు తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు. ప్రధాని పర్యటించే ప్రాంతాలన్నీ క్షుణంగా తనిఖీ చేయాలన్నారు. శ్రీశైలానికి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ప్రధానమంత్రి భద్రతాపరంగా అత్యంత భద్రత ఉంటుందన్నారు. గురువారం ప్రధాని పర్యటన నేపథ్యంలో ఆరోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీశైలానికి రాకపోకలు నిలుపుదల చేసినట్లు తెలిపారు.



ఏర్పాట్లు పూర్తి

(5వ పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సహా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కూటమి పార్టీల ప్రముఖ నాయకులు హాజరుకానున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని సభను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ప్రధాని సభకు 3 లక్షలకు పైగా ప్రజలు హాజరయ్యేలా పక్కా ప్రణాళికతో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో మంత్రివర్గం మొత్తం కర్నూలులో మకాం వేసింది. దాదాపు వంద మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, మంగళవారం రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డి, టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్‌యాదవ్, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, రాంప్రసాద్ సహా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ తదితరులు సభా ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసమీకరణ కోసం ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై నియోజకవర్గం నుంచి ఎంత మంది సభా ప్రాంగణానికి ఎలా చేర్చాలి, ఆహారం, తాగునీరు సరఫరా వంటి ఏర్పాట్లపై సమీక్షించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేశ్‌లు ఏర్పాట్లపై కూటమి నేతలకు వీడియో, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. అలాగే పీఎం ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్, కర్నూలు కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

శ్రీశైలంలో ముమ్మరంగా తనిఖీలు

శ్రీశైలం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాని పర్యటన నేపథ్యంలో నల్లమల అటవీ ప్రాంతంలో వచ్చే ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సున్నిపెంట నుంచి శ్రీశైలం వరకు రోడ్డు మార్గాల్లో పోలీసులు, కేంద్ర బలగాలు తనిఖీలు చేపడుతున్నారు. గత వారం రోజుల నుంచి నల్లమలను స్పెషల్ పార్టీ బలగాలు జల్లెడపడుతూ కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. రోడ్ ఓపెనింగ్ పార్టీ సిబ్బంది హ్యాండ్ హోల్డ్ మెటల్ డిటెక్టర్లు, పోలీస్ జాగిలాలతో తనిఖీలు చేపడుతున్నారు.



పోలీస్ జాగిలాలతో సెర్చ్ ఆపరేషన్ చేస్తున్న పోలీసులు

వైద్య బృందాల ఏర్పాటు

- కీలక ప్రాంతాల్లో 11 శిబిరాలు
- సభావేదిక సమీపంలోనూ వైద్య సిబ్బంది

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో ఎటువంటి సమయంలోనైనా అత్యవసర చికిత్స అందించేలా జిల్లా వైద్యాధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. రాగమయూరి గ్రీన్ హిల్స్ 11 పార్కింగ్ స్థలాల్లో 11 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ పి.శాంతికళ పర్యవేక్షిస్తున్నారు. వైద్య బృందంలో వైద్యాధికారితో పాటు స్టాఫ్ నర్సు, సూపర్‌వైజర్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఉంటారు. అలాగే హెలిప్యాడ్ వద్ద స్పెషలిస్టు డాక్టర్‌తో కూడిన ఓ టీం, ఎయిర్‌పోర్టు వద్ద మరో మెడికల్ టీమ్‌ను సిద్ధంగా ఉంచారు. అదేవిధంగా సభావేదిక వద్ద కూడా 65 టీంలు సిద్ధంగా ఉంటాయి. ఈ వైద్య శిబిరాలను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పద్మావతి, అడిషినల్ డైరెక్టర్ సునీల్, కడప ఆర్‌డీ రామగిడ్డయ్య స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.



వేదిక వద్ద వైద్య పరికరాలు

20 పడకలతో తాత్కాలిక వైద్యశాల

- వీఐపీల కోసం పది బెడ్లు
- ప్రధాని సభలో హాస్పిటల్



20 పడకల తాత్కాలిక హాస్పిటల్

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్‌హిల్స్ వద్ద 20 పడకలతో సాధారణ ప్రజలు, వీఐపీల కోసం మరో పది బెడ్లతో ప్రత్యేక హాస్పిటల్‌ను సిద్ధం చేశారు. ఈ ఆసుపత్రి నిర్వహణ, ఏర్పాట్లను కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు పర్యవేక్షిస్తున్నారు. అలాగే వీఐపీల కోసం పది పడకలతో కూడా హాస్పిటల్ సిద్ధం చేశారు. వీటితో పాటు ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్‌హిల్స్ వద్ద 14 మెడికల్ టీమ్‌లను డిప్యుటేషన్‌పై నియమించారు. మెడికల్ టీమ్‌లో ఆర్థో, ఫిజిషియన్, సర్జన్, అనస్థీషియా, కార్డియాలజి హెడ్ నర్సు, స్టాఫ్ నర్సు ఈసీజీ టెక్నీషియన్, అనస్థీషియా టెక్నీషియన్, ఎంఎన్‌వో, ఎఫ్ఎన్‌వో, డ్రైవర్ శానిటేషన్ వర్కర్స్ సభ్యులుగా ఉంటారు. 14న మెడికల్ టీమ్‌ల్లో ఒక్కొక్క టీమ్‌లో 11 మంది సభ్యులుగా ఉంటారు. నన్నూరు రాగమయూరి హిల్స్ వద్ద 300 మంది వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. అలాగే వీఐపీ, సాధారణ ప్రజల కోసం మొత్తం 30 పడకలతో తాత్కాలిక హాస్పిటల్‌ను ఏర్పాటు చేశారు. 15 పార్కింగ్ ప్రదేశాల్లో 104, 108 అంబులెన్సులను పదుల సంఖ్యలో సిద్ధంగా ఉంచారు. తాత్కాలిక వైద్యశాలను సూపరింటెండెంట్‌తో పాటు సీఎస్ఆర్ఎంవో డాక్టర్ టీసీహెచ్ వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, అడ్మినిస్ట్రేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివబాల స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.



జాతీయ రహదారి వెంబడి కూటమి పార్టీల జెండాలు



తుదిదశకు రహదారి నిర్మాణ పనులు



సభావేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐపీఎస్ అధికారులు



ప్రధాని పర్యటన ప్రాంతంలో తాత్కాలిక ఆసుపత్రి

ప్రధాని రాకతో పాఠశాలలకు సెలవు : డీఈవో

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తుండటంతో 15, 16 తేదీల్లో జిల్లా అంతటా అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు డీఈవో శామ్యూల్‌పాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఈ సెలవు వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యా సంస్థలు ఈ అంశమని గమనించి సహకరించాలని ఆయన కోరారు. ఆ రోజుల్లో జరిగే ఎఫ్ఏ-2 పరీక్షలు ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించాలని సూచించారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, వేదికపై నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి తదితరులు

ఆలూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అధ్యక్షతన మంగళవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నియోజకవర్గ కూటమి నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లడుతూ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా సీఎం చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ఈసారి సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నారన్నారు. 16న కర్నూలులో జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభలో రాష్ట్రంలో నూతన పెట్టుబడులు, కొత్త పరిశ్రమలను ప్రకటించనున్నారన్నారు. నియోజకవర్గం నుంచి బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని సీఎం ఆదేశాలు ఉన్నాయన్నారు. వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి 20వేల మందితో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు వైకుంఠం శివప్రసాద్, వాల్మీకి, శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్లు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, సత్తిబాబు, బీజేపీ ఇన్‌చార్జి వెంకట రాముడు, జనసేన నాయ కులు రంజిత్, టీడీపీ నాయకులు రామచంద్రనాయుడు, మండల కన్వీనర్లు తిప్పయ్య, విజయ్, కృష్ణయాదవ్, చిట్టి, నరసప్ప, కొన్నంకి మోహన్, శేషగిరి, ఉచ్చీరప్ప, విష్ణువర్ధన్‌రెడ్డి, బెంగళూరు కిషోర్, సీనప్ప, కురువ హనుమప్ప పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో రాష్ట్రం

- ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్
- లక్షలాదిగా జనసమీకరణ చేసేందుకు ఏర్పాట్లు
- వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనంద్‌బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నక్క ఆనంద్‌బాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్

ఆళ్లగడ్డ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నివాసానికి వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్క ఆనంద్‌బాబుతో కలిసి చేరుకున్నారు. టీడీపీ నాయకులు భార్గవ్‌రాం, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డితో కలిసి నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ 17నెలల క్రితం కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో అధికారాన్ని ఇచ్చారన్నారు. ఈనెల 16న ప్రధాని నరేంద్ర మోదీపర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే నక్క ఆనంద్‌బాబు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నుంచి లక్షలాదిగా జన సమీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నక్క ఆనంద్‌బాబు, రాంప్రసాద్, ఆళ్లగడ్డ పరిశీలకుడు పవన్‌కుమార్‌ను శాలువా కప్పి భార్గవ్‌రామ్, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

ప్రజారవాణాలో ఆటంకాలు ఉండొద్దు

- మంత్రుల ఆదేశాలు

కర్నూలు క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాని సభకు వచ్చే ప్రజలకు రవాణాలో ఎలాంటి ఆటంకాలు ఉండరాదని మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్‌రెడ్డి ఆదేశించారు. ప్రజారవాణాపై మంత్రులు చర్చించారు. సభా ప్రాంగణాల వద్ద నియోజకవర్గాల వారీగా వాహనాల ప్రవేశం, పార్కింగ్ స్థలం, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పోలీసు, రవాణా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని అన్నారు. డీటీసీ శాంతకుమారి, ఆర్‌టీఏలు, ఎంవీఐలు ఉన్నారు.

సాగునీటి నిపుణుడు సుబ్బరాయుడు మృతి

- వేదావతి, గుండ్రేవుల ప్రాజెక్టుల రూపశిల్పి
- సిద్ధేశ్వరం ప్రాజెక్టు కోసం అలుపెరగని పోరాటం
- తుదిశ్వాస వీడేవరకు సీమ ప్రాజెక్టుల కోసం పరితపించిన వ్యక్తి
- అనారోగ్యంతో మరణం.. పలువురి ప్రగాఢ సంతాపం

కర్నూలు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రాయలసీమ సాగునీటి నిపుణుడు, రిటైర్డ్ ఈఈ సుబ్బరాయుడు(80) అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస వీడారు. ఆయన మరణంతో సీమ ఓ జలవనరుల నిపుణుడిని కోల్పోయింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సహా పలువురు వామపక్ష నాయకులు, ఇంజనీర్లు, రాయలసీమ సాగునీటి సాధన సమితి, సీమ మేధావుల ఫోరం నాయకులు ఆయన భౌతికాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వృథాగా కడలి పాలవుతున్న కృష్ణా, తుంగభద్ర వరద రాయలసీమ కరువు పల్లెలకు మళ్లించి మెట్ట చేలను సస్యశ్యామలం చేయాలని తుదిశ్వాస వీడేవరకు తపించిన వ్యక్తి సుబ్బరాయుడు. జలవనరుల శాఖలో ఏఈఈగా విధుల్లో చేరిన ఆయన తెలుగుగంగ, ఎస్సార్బీసీ, హంద్రీనీవా ప్రాజెక్టుల్లో ఏఈఈ, డీఈఈ, ఈఈగా పని చేసి 2005లో పదవి విరమణ పొందారు. ఆ తరువాత కుటుంబ సభ్యులతో కలసి విరామ జీవితం గడపలేదు. సముద్రం పాలవుతున్న తుంగభద్ర జలాలు రాయలసీమ ప్రాంతానికి మళ్లిస్తే కరువు, వలసలు నివారించవచ్చని ప్రభుత్వానికి పలు నివేదికలు పంపించారు. వేదావతి ప్రాజెక్టు, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మిస్తే కర్నూలు పశ్చిమ ప్రాంతం సహా రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు తయారు చేశారు. ప్రభుత్వాలకు పంపించారు. ఆయన నివేదికల ఆధారంగానే ప్రభుత్వం డీపీఆర్ తయారు చేయించింది. ఈ రెండు ప్రాజెక్టులకు 2019 జనవరిలో నాటి సీఎం చంద్రబాబు రూ.6వేల కోట్లు మంజూరు చేశారు.




సుబ్బరాయుడు (ఫైల్)

సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం చేస్తేనే..

సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం చేస్తేనే సీమ పచ్చగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడమే కాదు. సీమ సాగునీటి నిపుణులను మేల్కొలిపి సిద్ధేశ్వరం అలుగు కోసం పోరాటం చేసిన వారిలో ఒకడిగా నిలిచారు. ఆ క్రమంలో శ్రీశైలం ఎగువన కృష్ణా నదిపై సిద్ధేశ్వరం అలుగు నిర్మించే ప్రదేశాన్ని సీమ సాగునీటి నిపుణులతో కలసి పరిశీలించేందుకు వెళ్లిన సుబ్బరాయుడు రాళ్లు దాటతుండగా కాలికి పదునైన రాయి తగిలి రక్తగాయమైంది. ఆ గాయం పెద్దదై చివరికి కాలు తీసేయాల్సి వచ్చింది. కృత్రిమ కాలు ఏర్పాటు చేసుకొని సీమ ప్రాజెక్టుల కోసం నిరంతరం శ్రమిస్తూ వచ్చారు. చనిపోవడానికి నాలుగైదు రోజులు ముందు కూడా గుండ్రేవుల జలాశయం 40 టీఎంసీల సామర్థ్యానికి పెంచితే కలిగే జల ప్రయోజనాలు తదితర అంశాలపై నిపుణులతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. అంతలో ఆరోగ్యం బాగలేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించగా, కోలుకోలేక మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆగస్టు 6న సీమ ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సాగునీటి నిపుణులు టి.లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, అక్కినేని భవానీప్రసాద్, నల్లబోతు చక్రవర్తి, జొన్నలగడ్డ రామారావు, బొజ్జ దశరథరామిరెడ్డి తదితరులు సుబ్బరాయుడును కలసి సీమ ప్రాజెక్టులపై చర్చించారు. ఈ రోజు ఆయన ఈ లోకాన్ని విడిచివెళ్లిపోవడం సీమకు తీరని అన్యాయమని టి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): 16న పీఎం మోదీ పర్యటనను విజయవంతం చేయాలని ఎన్జీవోస్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు ఎంసీ కాశన్న పిలుపునిచ్చారు. మంగళవారం నాయకుల సమావేశం నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి వర్గాలకు దీపావళి వెలుగులు నింపిన మోదీ సభను ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్మికులు, పెన్షనర్లు విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస యాదవ్, ముర్తుజావలి, రామకృష్ణ, హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాశన్న

ఉద్యోగాలన్నారు.. మోసం చేశారు..!

• ఒక్కొక్కరి నుంచి రూ.3.50లక్షల దాకా వసూలు • ఉడాయించిన కేటుగాళ్లు • రోడ్డెక్కిన బాధితులు • న్యాయం చేస్తామని డీఎస్పీ హామీ



ఆర్అండ్‌బీ రోడ్డుపై బైఠాయించిన బాధితులు

దొర్నిపాడు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలు ఇస్తామన్నారు.. నమ్మకంగా కలిగే ప్రవర్తించారు.. తీరా మోసం చేశారు. నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన వంద కోట్ల రూపాయలతో ఉడాయించారు. బాధితులు న్యాయం కోసం రోడ్డెక్కారు. ఆత్మహత్య శరణ్యమంటూ పురుగుమందు డబ్బాలతో ఆర్అండ్‌బీ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాలు.. దొర్నిపాడుకు చెందిన బాసిరెడ్డి వీరారెడ్డి, అతడి అల్లుళ్లు రాజారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్షియల్ కంపెనీ ప్రారంభించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఒక్కొక్కరి నుంచి రూ.2.50లక్షల నుంచి రూ.3.50ల వరకు వసూలు చేశారు. మూడేళ్ల ఉద్యోగ భద్రత కల్పించి నెలకు రూ.40వేలు జీతం ఇస్తామని భరోసా ఇచ్చారు.

ఆళ్లగడ్డ, రుద్రవరం, దొర్నిపాడు, అనంతపురం జిల్లా యల్లనూరు మండలాని చెందిన దాదాపు 2,500మంది నిరుద్యోగులు డబ్బులు చెల్లించారు. వీరిని హెల్త్ అండ్‌వెల్త్ కంపెనీలో చేర్పించుకొని రూ.40వేలు జీతం కొన్నినెలలు అందజేశారు. నిరుద్యోగులు ఆ కంపెనీకి ఆకర్షితులయ్యారు. ఉద్యోగాల నానా పాట్లు పడి ఇళ్లు, బంగారు తాకట్టు డబ్బులు చెల్లించారు. కాగా ఈనెల 7వ తేదీన యల్లనూరు పోలీసుస్టేషన్‌లో రాజారెడ్డిపై చీటింగ్ కేసు నమోదైంది. నెల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో వీరారెడ్డిని బాధితులు ప్రశ్నించారు. డబ్బులు ఇస్తానని బాధితులను నమ్మబలికించాడు. మంగళవారం 500మంది దాకా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్‌రెడ్డి అక్కడికి చేరుకొని విషయంపై ఆరా తీశారు. డబ్బులు కట్టించుకున్న వారిపై కేసు నమోదుచేసి న్యాయం చేసేలా చూస్తానని అన్నారు. తమకు న్యాయం చేసే వర కు నిరసన విరమించేది లేదని బాధితులు రోడ్డుపై బైఠాయించారు. దీంతో డీఎస్పీ ప్రమోద్ బాధితుల వద్దకు వచ్చి ఎవరు ఎంత డబ్బు కట్టింది తగిన రశీదులతో పోలీసుస్టేషన్‌లో అందజేస్తే వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రాజారెడ్డి, వీరారెడ్డి, మహేశ్వర్‌రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

కేఎంసీ ఇన్‌చార్జి ఏడీగా మల్లేశ్వరమ్మ



కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కాలేజీ (కేఎంసీ) ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)గా మల్లేశ్వరమ్మను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా.కే.పద్మావతమ్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడీగా పని చేస్తున్న నాగరత్నమ్మ ఇటీవల డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది కడప రీజనల్ డైరెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఖాళీగా ఉన్న స్థానాన్ని కర్నూలు జీజీహెచ్‌లో ఏడీగా ఉన్న వై.మహేశ్వరమ్మను ఇన్‌చార్జి ఏడీగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

డీటీడబ్ల్యూవోగా సురేష్

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా డి.సురేష్ మంగళవాం బాధ్యతలు స్వీకరించారు. కొద్దికాలంగా ఇన్‌చార్జి అధికారులే బాధ్యతలు నిర్వహించారు. అనంతపురం జిల్లాలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న సురేష్‌ను ఉన్నతాధికారులు పదోన్నతిపై కర్నూలుకు పంపారు.

'గూగుల్‌తో అభివృద్ధి'

• ఆర్‌టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు



కర్నూలు కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, యంగెస్ట్ స్టేట్‌గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హైఎస్ట్ స్టేట్‌గా నిలుస్తుందని ఏపీఎస్ఆర్‌టీసీ కడప రీజనల్ చైర్మన్ పూల నాగరాజు అన్నారు. మంగళవారం కర్నూలు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని అన్నారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2లక్షల మందికి ఉపాధి కల్పించడం, గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమన్నారు. హైదరాబాదు మైక్రోసాఫ్ట్ రావడంతో ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఏపీ భవిషత్ అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారుతోందని అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచీ చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు.

16, 17 తేదీల్లో చెస్ పోటీలు



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలు స్పోర్ట్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరలోని కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఈ నెల 16, 17 తేదీల్లో రాజావర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నాయక్, ఇమామ్ తెలిపారు. మంగళవారం ఎంపీ నాగరాజు, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే దస్తగిరి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డితో కలిసి కరపత్రాలు విడుదల దుల చేశారు. రాజావర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు ఏవీ సుచిత్ర, ఏవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.మిత్రవింద, ఏవీ ప్రశాంత్ రెడ్డి సహకారంతో రూ.3లక్షల నగదు బహుమతి, 200 ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.

మోదీ సభను విజయవంతం చేద్దాం

• తెరపైకి గొందిపర్ల బ్రిడ్జి, గుండ్రేవుల ప్రాజెక్టు
• కోడుమూరు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
• టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల సమావేశం



మాట్లాడుతున్న కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహా రెడ్డి

కర్నూలు రూరల్ అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈనెల 16వ పీఎం సభను విజయవంతం చేయాలని కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కోడుమూరు నియోజకవర్గ కూటమి నాయకుల సమావేశంలో మాట్లాడుతూ వెనకబడిన రాయలసీమ అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు ఉద్దేశ్యమమన్నారు. అందుకే మోదీని కర్నూలుకు తీసుకొస్తున్నారని వివరిం చారు. నాయకులు సమష్టిగా కృషిచేసి జనసమీకరణ చేసి సభకు తీసుకరావాలన్నారు. వైసీపీ రాక్షస పాలనతో ఐదేళ్ల నరకం అనుభవించా మన్నారు. డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్దన్‌రెడ్డి జనం తరలింపులో కీలకం కానున్నట్లు వివరించారు. పార్టీ పరిశీలకుడు రామలింగారెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయ కులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని, త్వరలోనే శుభవార్త వింటారన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే బాధ్యత తామే తీసుకుంటామన్నారు. నియోజ కవర్గానికి 800 ఆర్టీసీ బస్సులు కేటాయించామని, నాయకులు ప్రజలను సభకు తరలించాలని సూచించారు.

● కాగా ఈ సమావేశంలో గొందిపర్ల బ్రిడ్జి, గుండ్రేవుల ప్రాజెక్టు అంశం తెరపైకి వచ్చింది. కర్నూలు నుంచి గొందిపర్ల, దేవమడకు 26 కి.మీ.లు ప్రయానించాల్సి వస్తోందని కేడీసీసీబీ చైర్మెన్ విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. పాతబస్టాండ్ రాఘవేంద్ర మఠం నుంచి తుంగభద్ర మీదుగా గొందిపర్ల వరకు వంతెన నిర్మిస్తే అక్కడి ప్రజలు 2 కి.మీ.లు ప్రయాణించి కర్నూలుకు చేరుకుంటారన్నారు. వంతెన నిర్మాణానికి రూ.293 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అలాగే గుండ్రేవుల ప్రాజెక్టు, కోడుమూరు, ప్యాలకుర్తికి శాశ్వత మంచి నీటి సౌకర్యాం కోసం నిధులు కేటాయించేలా మాట్లాడేందుకు సభలో పీఎం, సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

జీఎస్టీ సంస్కరణలతో..

• మంత్రి గొట్టిపాటి రవికుమార్



మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

కల్లూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): 16న ప్రధానమంత్రి మోదీ జిల్లా పర్యటనను జయప్రదం చేద్దామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గౌరుచరిత, గౌరు వెంకటరెడ్డి, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ 2.0 సంస్కరణతో అన్నివర్గాల ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, చైతన్యరెడ్డి, యం.ఎస్.రాజు, జనసేన అధ్యక్షుడు చింతా సురేష్‌బాబు, బీజేపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

తెగిపడిన మెయిన్ విద్యుత్ వైరు

• తప్పిన ప్రమాదం



తెగిపడిన విద్యుత్ వైరును చూపుతున్న స్థానికులు

కోసిగి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక నాల్గవ వార్డు ఈశ్వరస్వామి దేవాలయం ముందు మెయిన్ విద్యుత్ వైరు ఇంటిపై తెగి పడటంతో పెద్ద ప్రమాదమే తప్పింది. కాలనీవాసులు సజ్జలగుడ్డం నాగరాజు, కొల్లి వినోద్‌కుమార్, కొల్లి వీరేష్‌తో పాటు మరో 50మంది కాలనీ వాసులు విద్యుత్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో మెయిన్ లైన్ విద్యుత్ వైరు కిందకు తెగి పడటంతో నిప్పురవ్వలు ఎగిసిపడి కాలనీవాసులు భయాందోళనలతో బయటకు వచ్చేశారు. విద్యుత్ అధికారులు, లైన్‌మెన్లు సమయానికి స్పందించకపోవడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏడాది కాలంగా సమస్య ఉందని చెబుతున్నప్పటికీ విద్యుత్ అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెయిన్‌లైన్ వైరును విద్యుత్ సిబ్బందితో కాకుండా ప్రైవేటు వ్యక్తితో మరమ్మతు చేయించడ మేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. విషయాన్ని విద్యుత్ ఏఈ వీరేష్‌ను వివరణ కోరగా.. లైన్‌మెన్‌కు సమాచారం ఇచ్చామని, వారు సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.

ఆలూరులో ఫ్లెక్సీల రగడ

• చిరిగిన గుమ్మనూరు జయరాం జన్మదిన ఫ్లెక్సీలు
• వైకుంఠం అనుచరులపై గుమ్మనూరు మండిపాటు
• పెద్దఎత్తున గుమికూడిన ఇన్‌చార్జి జ్యోతి అనుచరులు
• పోలీస్‌స్టేషన్‌లో జయరాంపై ఫిర్యాదు



ఎమ్మెల్యే జయరాం, వైకుంఠం జ్యోతి అనుచరుల వాగ్వాదం

ఆలూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రశాంతంగా ఉన్న ఆలూరులో అనంతపురం జిల్లా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరా జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు చిరిగిపోవడం మంగళవారం వివాదస్పదంగా మారింది. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అనుచరులు ఫ్లెక్సీలు చింపేశారని జయరాం ఒక్కసారిగా కోపోద్రిక్తుడయ్యారు. దీంతో వైకుంఠం జ్యోతి అనుచరులకు, జయరాంకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఒక్కసారిగా పెద్దఎత్తున టీడీపీ నేత వైకుంఠం శివప్రసాద్ అక్కడికి చేరుకోకముందే పోలీసులు వివాదాన్ని సద్దుమణిగించి అక్కడి నుంచి జయరాంను పంపించివేశారు. దీంతో ఏం జరుగుతుందోనని టీడీపీ కార్యకర్తల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఉద్దేశపూర్వకంగానే ఫ్లెక్సీలు చింపివేశారని జయరాం ఆరోపించారు. ఇదే విషయంపై ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ఫ్లెక్సీలు చింపి వేసే అంత దిగజారుడు రాజకీయాలు తమవి కావన్నారు. అనవసరంగా తమ అనుచరులపై ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే జయరాంకు తగదన్నారు. తాను కూడా జరిగిన సంఘటనపై పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గుమ్మనూరు జయరాం, శ్రీనివాసులపై పోలీసులకు వైకుంఠం జ్యోతి అనుచరులు అబిద్, శివ, నాగరాజులు ఆలూరు ఇన్‌చార్జి ఎస్ఐ దిలీప్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

బేతంచెర్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన మండలంలోని కొమ్మారికొట్టాల గ్రామ సమీపంలో ఉన్న జిందాల్ మైన్స్‌లో చోటుచేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. వివరాలు.. బేతంచెర్లకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి(28) జిందాల్ మైన్స్‌లో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం శ్రీకాంత్‌రెడ్డి తన పనిలో నిమగ్నమై ఉండగా.. టిప్పర్ వాహనం డ్రైవర్ చంద్రశేఖర్ రెడ్డి అజాగ్రత్తగా అకస్మాత్తుగా వెనకి నుంచి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం శ్రీకాంత్‌రెడ్డిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తల్లి లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి దుర్మరణం

ఆళ్లగడ్డ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బస్సును తప్పించబోయి బైక్ అదుపుతప్పి మొక్కజొన్న పంటలో దూసుకుపోయి ఓవృద్ధురాలి దుర్మరణం పాలైంది. ఈ ఘటన మండలంలోని జమ్మలమడుగు రస్తాలో మంగళవారం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. నంద్యాలకు చెందిన వెంకటసుబ్బారెడ్డి, జయ లక్ష్మమ్మ(59) బైక్‌పై జమ్మలమడుగు మండలం పాలూరులో వారి బంధువులు చనిపోగా చూసి తిరిగి వస్తున్నారు. జమ్మలమడుగు రస్తాలో రైతులు మొక్కజొన్న పంటను ఆరబెట్టారు. ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి వారి బైక్ మొక్కజొన్న పంటలోకి దూసుకుపోయింది. అదుపు తప్పి కింద పడటంతో జయలక్ష్మమ్మ బస్సు చక్రాల కింద పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేశారు.

కొడుకు పుట్టలేదని కలత చెంది..

• గూడ్స్‌రైలు కిందపడి వ్యక్తి బలవన్మరణం



విలపిస్తున్న కుటుంబ సభ్యులు

ఆదోని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అతడికి ఓ కుమార్తె ఉందని, కొడుకు పుట్టలేదని కలత చెందాడు. గూడ్స్ రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఇస్వీ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ గోపాల్ తెలిపారు. వివరాలు.. ఆదోని మండలం మదిరే గ్రామానికి గంపల సోమ(31) పెళ్లై ఓకుమార్తె కూడా ఉంది. ఎనిమిదేళ్లుగా మగ సంతానం కోసం అతడు పరితపిస్తున్నాడు. ఈ విషయంలో మనోవేదనకు గురయ్యాడు. మంగళవారం మధ్యాహ్నం ప్రాంతంలో ఇస్వీ రైల్వేస్టేషన్ వద్దకు చేరుకున్నాడు. అటుగా వస్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లడంతో రైలు ఢీకొంది. సోమ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరికి గాయాలు

చాగలమర్రి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): డివైడర్‌ను కారు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ఘటన మండలంలోని నగల్లపాడు గ్రామ సమీపంలో మంగళవారం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. హైదరాబాదు నుంచి తిరుపతికి వెళ్తున్న కారు టైర్ పంచర్ కావడంతో అదుపుతప్పి పక్కనే డివైడర్‌ను ఢీకొంది. కారులో వెళ్తున్న క్రిష్ణమూర్తి, భారతి గాయపడ్డారు. కారు నుజ్జు అయింది. టోల్ ప్లాజా సిబ్బంది స్పందించి డివైడర్ ఢీకొన్న కారును తొలగింప చేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేశారు.

తేలిన బంగారు ఆభరణాల లెక్క

• క్షుణ్ణంగా తనిఖీ చేసిన అధికారి



తనిఖీ చేస్తున్న జువెలరీ అధికారి పాండురంగారెడ్డి

బనగానపల్లె, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నందవరం శ్రీచౌడేశ్వరీమాత బంగారు ఆభరణాల లెక్క తేలింది. మంగళవారం జువెల్లరీ అధికారి పాండురంగారెడ్డి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గతంలో పనిచేసిన ఈవోలు రామానుజన్, కామేశ్వరమ్మ, ప్రస్తుత ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పీవీ.కుమార్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, ఆలయ పూజారుల సమక్షంలో చౌడేశ్వరీమా ఆభరణాలను లెక్కించారు. మొత్తం 7కిలోల 435 గ్రాముల, 140 మిల్లీ గ్రాములుగా లెక్క తేల్చారు. 12 ఏళ్లుగా ఆభరణాలను లెక్కలు తేల్చకపోవడంతో కొంత బంగారు మాయమైందని భక్తులు ఆరోపణలు చేశారు. ఇటీవలే ఓ భక్తురాలు దేవదాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. బ్యాంకు లాకర్లలో ఉన్న బంగారు ఆభరణాలను ఆలయానికి తీసుకువచ్చి తనిఖీ చేశారు. ప్రతి బంగారు వస్తువులను రికార్డులతో సరిచూశారు. బంగారు ఆభరణాలు యథాతథంగా ఉన్నాయని, ఏ ఒక్క ఆభరణం మాయం కాలేదని భక్తుల ఆరోపణలను దేవాదాయశాఖ అధికారులు నివృత్తి చేశారు. పాండురంగారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆభరణాలు సక్రమంగానే ఉన్నాయని, ఇంకా వెండి వస్తువులను తనిఖీ చేస్తున్నట్లు వెల్లడించారు.

విద్య, వైద్య రంగాల్లో చేయూతకు కృషి

• కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి



బ్రహ్మం చౌదరిని సన్మానిస్తున్న కమ్మసంఘం నాయకులు

కర్నూలు కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కమ్మ కులానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి విద్య, వైద్య రంగాల్లో చేయూత అందించేందకు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి అన్నారు. ఇటీవల ఏపీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బ్రహ్మం చౌదరి మంగళవారం కర్నూలుకు వచ్చారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండు సమీపంలోని హోటల్ త్రిగుణ ఇన్ సమావేశ హాలులో ఆయనను జిల్లా కమ్మసంఘం నాయకులు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కమ్మ సమాజాభివృద్ధికి, పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన కమ్మ కుల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్మ సంఘం అధ్యక్షుడు కమ్మ కృష్ణమోహన్, కార్యదర్శి పెనికలపాటి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు దుగ్గపూడి నాగిరెడ్డి, డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, గుమ్మల్ల శేఖర్, పోలూరు శేఖర్, తమ్మినేని మీనాక్షి నాయకుడు, సోంపల్లి శేఖర్, మాధవనాయుడు, నాయినేని ఉపేంద్ర, రాయవరపు లక్ష్మినారాయణ, ఆపతి చంద్రశేఖర్, సాదినేని మురళీధర్, పెనికలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

గూడూరు అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అన్న క్యాంటీన్ ద్వారా రోజూ పేదలకు భోజనం అందుతుందని బీజేపీ నాయకుడు గజేంద్ర గోపాల్ నాయుడు తెలిపారు. మంగళవారం క్యాంటిన్‌ను పరిశీలించారు. అనంతరం 250 మంది పేదలకు అన్నదానం చేశామన్నారు.

పెంపుడు జంతువుల యజమానులకు నోటీసులు

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సంచరిస్తున్న పెంపుడు జంతువుల యజమానులకు నగర పాలక ప్రజారోగ్య అధికారి ఎస్‌బి.విష్ణుమూర్తి మంగళవారం నోటీసులు జారీ చేశారు. పందులు, ఆవులు, గాడిదలు, గేదెలు రోజు నగరంలోని ప్రధాన రహదారులు, మధ్యలో సంచరిస్తూ వాహనాల రాకపోలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు. వెంటనే తమ జంతువులను తమ వద్దే ఉంచుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెల్త్ ఆఫీసర్ ఈ నోటీసులో హెచ్చరించారు.

స్పందించారు.. గుంతలు పూడ్చారు

గూడూరు అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మండల కేంద్రం నుంచి పెంచికలపాడు రహదారిలో గుంతలను అధికారులు పూడ్చివేయించారు. సెప్టెంబరు 26వ తేదీన 'గుంత' శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన అఆఇకారులు కంకర వేసి, డస్టుతో పూడ్చారు.


పెంచికలపాడు వంతెన వద్ద గుంతల పూడ్చివేత

అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం

కర్నూలు స్పోర్ట్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాయల సీమ యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళా క్రీడా పోటీలు సాయిక్రిష్ణ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో ప్రారంభమయ్యాయి. అధినేత పి.గోవర్ధన్ రెడ్డి హాజరై కబడ్డీ వాలీబాల్, చెస్ పోటీలు ప్రారంభమయ్యాయి. మహిళా క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేటట్లు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అతిథులు ధన్యవాదాలు తెలిపారు. క్రీడా నైపుణ్యం ప్రదర్శించి విజేతలు కావాలన్నారు. కబడ్డీ -8, వాలీబాల్ 8, చెస్ 8, డిగ్రీ కళాశాల జట్లు హాజరయ్యారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కే.రోసిరెడ్డి, ఏవో వెంకటేశ్వర్లు, ఆర్‌యూ గేమ్స్ కోఆర్డినేటర్ డా శివకిషోర్, సీఈవో సుజన్ కళ్యాణి, ప్రిన్సిపల్ ఎస్ఎండీ జాన్, కే.సుందర్ రాజు, పీడీలు ఇద్రుస్ బాషా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేస్తున్న నిర్వాహకులు

వైద్యుల సమస్యలను పరిష్కరించాలి


నిరసన తెలుపుతున్న వైద్యులు

ఓర్వకల్లు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని వైద్యులు డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా మంగళవారం హుశేనాపురం పీహెచ్‌సీ వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ

కర్నూలు స్పోర్ట్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన మొగలి వెంకట్రామ్ రెడ్డి అండర్-20 బాలుర 800, 1,500 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు సాధించినట్లు అసోసియేషన్ కార్యదర్శి సుబ్బరత్నాలు తెలిపారు. ఈ నెల 10 నుంచి 14 వరకు ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో మన రాష్ట్రం తరుపున పాల్గొన్నారన్నారు. అసోసియేషన్ చైర్మన్ హర్షవర్దన్, సభ్యులు విక్టర్, భరత్, లక్ష్మయ్య, శ్రీనివాసులు అభినందించారు.


వెంకట్రామ్ రెడ్డి

మెటీరియల్ పంపిణీ


మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ మంగళవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకే మెటీరియల్‌ను పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు మెటీరియల్‌ను వినియోగించుకుని రాణించాలని సూచించారు. అధ్యాపకులు ప్రసన్న కుమార్, విజయశేఖర్, మల్లికార్జున, చిన్న మల్లేశ్వరుడు, ఉల్లోజిరావు పాల్గొన్నారు.

రుషికొండ భవనాలను వినియోగంలోకి తేవాలి

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విశాఖలోని రుషికొండ భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సుభాష్‌చంద్రబోసు కోరారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ భవనాలను పరిశీలించి, సబ్‌కమిటీ వేశారని అన్నారు. ఏడాది గడచినా ప్రజలకు అందుబాటులోకి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు.


సుభాష్‌చంద్రబోస్

పారిశుధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే చర్యలు

సి. బెళగల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవని ఎంపీడీవో రాణెమ్మ హెచ్చరించారు. బురాన్‌దొడ్డి, మారందొడ్డి, బ్యాథోలి గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు రావడతో సంబంధిత కార్యదర్శులతో మాట్లాడారు. మురుగు కాల్వల నిర్వహణ, వీధి దీపాలు వెలిగేలా చూడాలన్నారు. మహిళా రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఎంపీడీవో కోరారు.

గూగుల్ రాకతో రాష్ట్రం అభివృద్ధి

కర్నూలు అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విశాఖకు గూగుల్ రాక తో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 12 నెలల్లోనే శ్రమించి నేషనల్ హైవేల పాలసీల్లో కూడా మార్పులు చేయించి రూ.2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పేట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ శక్తి వంచన లేకుండా తీవ్రంగా తపన పడ్డారని తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.


నంద్యాల నాగేంద్ర



బాల్య వివాహం చేస్తే జైలుకే..


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జరినాబాను

సి. బెళగల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చేసేవారు జైలుకెళ్లక తప్పదని ఐసీడీఎస్ సూపర్ వేజర్ జరినాబాను హెచ్చరించారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 22 సంవత్సరాలు నిండాకే వివాహం చేయాలన్నారు. అనంతరం బేటీ బచావో, బేటీ పడావో అంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యకర్త సరోజమ్మ ఉన్నారు.

వాహనాల మళ్లింపు

గూడూరు అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16వ తేదిన భారత ప్రధానమంత్రివర్యులు నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు కర్నూలుకు వస్తున్న సందర్భంగా ఆదోని వైపు నుండి వచ్చే వాహనాలను కె నాగలాపురం వైపు నుండి చిన్నటేకూరు హైవే మీదుగా మళ్లింపు చేపడుతున్నట్లు కె నాగలాపురం ఎస్‌ఐ శరత్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాగే ఎద్దుల బండ్లు, పశువులు, గోర్రెలు రోడ్ల మీదకు వదలకూడన్నారు.

మోదీ పర్యటనను అడ్డుకుంటాం

● యువజన కాంగ్రెస్ నాయకులు


మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు

కర్నూలు అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మోదీ జిల్లా పర్యటనను అడ్డుకుంటామని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు హెచ్చరించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సిటీ ప్రెసిడెంట్ జిలానీ బాషా, లాజర్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేరుకు డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుం టూ హడావుడి చేయడమే తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. మోదీ సభ కోసం రూ.కోట్లు తగలేస్తున్నారని మండిపడ్డారు. జిలానీబాషా మాట్లాడుతూ ప్రధాని పర్యటనతో ఒరిగిందేమీలేదని, రూ.400 కోట్ల ప్రజా ధనం వృథా అవడం తప్ప అన్నారు. ఈ నిదులను అభివృద్ధికి ఉపయోగించవచ్చు కదా? అని ప్రశ్నించారు. జీఎస్టీతో వందల కోట్లను ప్రజల నుంచి దోచుకున్నారని ఆరోపించారు. ఆర్ ప్రతాప్, బస్తిపాడు దస్తగిరి, రాజేశ్వరీ పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

సి. బెళగల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఎంపీడీవో రాణెమ్మ సూచించారు. మంగళవారం పోలకల్లు, ఇనగండ్ల, సిబెళగల్ గ్రామాల ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. పనులు కల్పిస్తామని వలస వెళ్లొద్దని కూలీలకు సూచించారు.

బుడగ జంగాల సంక్షేమానికి కృషి


ఎంపీకి వినతిపత్రం ఇస్తున్న బుడగ జంగాలు

కల్లూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బుడగ జంగాల సంక్షేమానికి కృషి చేస్తానని నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నగరంలోని శ్రీనివాసనగర్ బేడ బుడగ జంగాల కాలనీలో ఎంపీ పర్యటించారు. పార్లమెంట్‌లో ప్రస్తావించి వారికి న్యాయం చేసేలా కృషి చేస్తానన్నారు. సంఘం అధ్యక్షుడు తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ బేడ బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలని కూటమి ప్రభుత్వం శాసనసభలో ఏకగ్రీవ తీర్మాణం చేసిందన్నారు. అనంతరం ఎంపి బైరెడ్డి శబరికి వినతిపత్రం అందజేశారు.

బాలికలను రక్షిద్దాం.. చదివిద్దాం

గూడూరు అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలికలను రక్షించి, చదివించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలికలు, కస్తూర్బాలో బేటీ 'బచావొ - భేటి పడావో' నిర్వహించారు. బాల్యవివాహాలు చేసినవారికి రూ. లక్ష జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న పద్మావతి

తొలితరం ఫొటోగ్రాఫర్ మొదలియార్ మృతి

కర్నూలు కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాయలసీమలోనే తొలితరం ఫోటోగ్రాఫర్ వేలూరు తంబి మొదలియార్ (92) మంగళవారం కన్నుమూశారు. 1940లో మొదలియార్ ఫోటో స్టూడియోను స్థాపించారు. ఆయన వద్ద పనిచేసిన వేలాది మంది ఫొటో, వీడియోగ్రాఫర్లుగా రాణిస్తున్నారు. 1953 అక్టోబరు 1న ఆంధ్రరాష్ట్ర అవతరణ వేడుకల్లో ఆయన తీసిన ఫొటోలు చారిత్రకంగా నిలిచిపోయాయి. నాటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్, ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సీఎం టంగుటూరి ప్రకాశం పంతులు ఫోటోలను తీశారు. కాగా బుధవారం మధ్యాహ్నం కర్నూలులో అంత్యక్రియలు చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



వనభోజన కరపత్రం ఆవిష్కరణ


కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎంపీ నాగరాజు

కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కురువ సంఘం కార్తీక వనభోజన కరపత్రాన్ని ఎంపీ నాగరాజు ఆవిష్కరించారు. మంగళవారం పంచలింగాలలోని నివాసంలో మాట్లాడుతూ నవంబరు 2న పెద్దపాడు రోడ్డులోని మోడల్ స్కూల్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కురువ సంఘం అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, గుడిసె శివన్న, ఎంకే రంగస్వామి, సునీలీలమ్మ, పెద్దపాడు ధనుంజయ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి


మాట్లాడుతున్న బెస్త సంఘం నాయకులు

కర్నూలు కలెక్టరేట్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కరిమద్దెల భాస్కర్ రావు, రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం బిర్లా కాంపౌండ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామం నుంచి బెస్తలు తరలివచ్చి ఐక్యతను చాటాలన్నారు. పిటీ సాయిప్రదీప్, టీజీ రమేష్, పీజీ వెంకటేష్, టీకే రియాజ్‌బాషా, దర్గస్వామి పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

కర్నూలు అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రధాని జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి అచ్చె న్నాయుడు, అనంతపురం ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్‌తో సమావేశమయ్యారు.

ప్రభుత్వం కట్టుబడి ఉంది


పల్లా శ్రీనివాసరావుతో నాయకులు

కర్నూలు కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వీరశైవుల డిమాండ్లను నెరవేర్చేందుకు టీడీపీ కట్టుబడి ఉందని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కర్నూలుకు విచ్చేసిన ఆయనతో ప్రభుత్వ అతిథి గృహంలో వీరశైవ నాయకులు సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినమేరకు వీరశైవులకు కేంద్రంలో ఓబీసీలుగా గుర్తింపు, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా, రాష్ట్రంలోని శైవ ఆలయాల్లో పాలకమండలి సభ్యులుగా వీరశైవులకు అవకాశం ఇవ్వాలన్నారు. నాయకులు ఏజీ మల్లికార్జునప్ప, జి.చంద్రశేఖరప్ప, ఎస్వీ శివరాజు, జేపీ మల్లికార్జునయ్య పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాపాయం నుంచి రక్షణ

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో కుప్పకూలిన వ్యక్తిని సీపీఆర్ చేసి, ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించవచ్చని కర్నూలు జీజీహెచ్ ఎమర్జెన్సీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల న్యూ క్యాజువాల్టీలో జాతీయ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్టు సీపీఆర్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. వైద్య విద్యార్థులకు, పారా మెడికల్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. సీపీఆర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపారు. సీపీఆర్‌తో ఆగిన రక్తప్రసరణ మొదలై అవయవాలకు చేరుతుందన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డా.శారద, అనస్థీషియా అసిస్టెంట్లు ప్రొఫెసర్లు డా.బాలసారయ్య పాల్గొన్నారు

అసత్య ఆరోపణలు మానుకోవాలి

కర్నూలు లీగల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు గురించి వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలను మానుకోవాలని టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.నాగముని హితవు పలికారు. మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సుముఖంగా ఉన్నారని ఏర్పాటు చేస్తున్నారన్నారు. పూర్తి వివరాలు తెలియకుండా వైసీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బడేసాహేబ్, యనమల రామకృష్ణుడు, మధు, శంకర్‌సింగ్ పాల్గొన్నారు.

విశ్రాంత ఇంజనీర్‌కు నివాళి

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టుల కొరకు శ్రమించిన విశ్రాంత ఇంజనీరు సుబ్బరాయుడు మృతి తీరని లోటని సీఐటీయూ నగర అధ్యక్షుడు నగేష్, సీపీఐ నగర కార్యదర్శి రామక్రిష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మృతదేహానికి నివాళి అర్పించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న వి.మల్లికార్జునరావు

కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలసల మల్లికార్జునరావు పేర్కొన్నారు. మంగళవారం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాజాబాషా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. స్పందించిన చైర్మన్ కమిటీ వేసి తెలంగాణ, కర్ణాటకలో అమలయ్యే పథకాలను కమిటీ సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. కార్మిక ఉప కమిషనర్ కే.వెంకటేశ్వర్లు, సహాయ కమిషనర్లు సాంబశివ, సీతాలక్ష్మి, అధికారులు హేమాద్రి, కేశన్న ఉన్నారు.

శనగ విత్తనాల పంపిణీ

ఆదోని, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో మంగళవారం ఏపీ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప చేతులమీదుగా రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేశారు. దేవేంద్రప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, సాగు ఖర్చులు తగ్గించి, అధిక దిగుబ డులు సాధించడానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రైతులు అధునాతన పద్ధతు లను పాటిస్తూ, దిగుబడిని పెంచుకోవాలని సూచించారు.

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా కృషి చేస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ శివారెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్‌మేళా నిర్వహించారు. 11 బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొని 114 మంది నిరుద్యోగులకు వారి కంపెనీలలో ఉద్యోగాలు కల్పించారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి సాయి తేజ, డెవలప్మెంట్ కో ఆర్డినేటర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం పథకాలందించాలి

ఆదోని టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ పథకాలను అందించాలని ట్రాన్స్‌జెండర్ శ్రేయరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మునిసిపల్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ట్రాన్స్‌జెండర్లకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు లేవ్వని అన్నారు. ప్రభుత్వం తమకు అందజేస్తున్న పథకాలు చాలా మందికి లభించని కారణంగా ఉపాధి కోసం ఇతర ప్రాం తాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందన్నారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ కృష్ణనుకు వినతి పత్రం ఇచ్చారు.

ఆత్మవిశ్వాసం అవసరం

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో నేర్చుకోవాలన్న పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ మాస్టర్ మోటీ వేటర్ గౌతమి అన్నారు. మంగళవారం పట్టణంలోని కిడ్డీస్ గ్లోబల్ రూట్స్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటిని చేరుకోవడానికి ప్రణాళిక వేసుకోవాలని అప్పుడే విజయాన్ని సాధిస్తారన్నారు. పలు విషయాలపై అవగాహన కల్పించారు. కిడ్డీస్ రూట్స్ సంస్థల అధినేతలు కేశవ నారాయణ రెడ్డి, చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

దేవనకొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి కారన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండలో రజకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 18 రాష్ట్రాలలో రజకులు ఎస్సీ, ఎస్టీ జాబితాలో ఉన్నారన్నారు. సీఎం చంద్రబాబు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్, పెద్దయ్యబజారి, నర్సారావ్, తదితరులు ఉన్నారు.

బీసీ హాస్టల్‌ను పునఃప్రారంభించాలి

దేవనకొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): దేవనకొండలో మూసివేసిన బీసీ హాస్టల్‌ను పునఃప్రారంభించాలని టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ కోరారు. మంగళవారం ఆలూరులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ దేవనకొండలో సరైన హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో పేద విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మూసివేసిన బీసీ హాస్టల్‌ను తిరిగి ప్రారంభించి మెరుగైన వసతులు కల్పించాలని కోరారు.

ప్రధాని పర్యటనను వ్యతిరేకిస్తున్నాం

ఆదోని టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంలో విఫలమైన ప్రధాని మోదీ రాష్ట్ర పర్యట నను వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయినాథ్ విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడు తూ ప్రత్యేక హోదాతోపాటు విభజన హామీలను మోదీ విస్మరించారని విమర్శించారు. 11 సంవత్సరాలుగా అధిక జీఎస్‌టీ వసూలు చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం తగ్గిస్తు న్నామని మాయమాటలు చెప్పడాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. డీసీసీ మాజీ ఉపా ధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ దిలీప్ దోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీరావు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్ పాల్గొన్నారు

హామీలను విస్మరించిన ప్రధాని

మద్దికెర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విభజన హామీలను విస్మరించారని సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కోదండ రాముడు, సీపీఐ నాయకులు పెరవలి సుధాకర్, బొజ్జన్న పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు ఈకేవైసీ చేయించుకోవాలి

మద్దికెర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కూలీలు ఈకేవైసీ చేయించుకోవాలని ఏపీవో నర్సిరెడ్డి కోరారు. మంగళవారం ఏపీవో మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఈకేవైసీ చేయించుకోవడం వల్ల దొంగ మస్టర్లను నివారించవచ్చన్నారు. అంతేగాక ఒకరికి మరొకరు పని చేసే విధానానికి కూడా స్వస్తి పలకవచ్చన్నారు. అందువలన జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దు

● 21 నుంచి సీసీఐ పత్తి కొనుగోలు
● మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోవిందు


మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోవిందు

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రైతులు ఖరీఫ్‌లో పండించిన పత్తిని తొందరపడి తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోవిందు పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో విలేక రుల సమావేశంలో మాట్లాడారు. మార్కెట్ యార్డ్‌లో పత్తి ధరలు స్వల్పంగా తగ్గిన మాట వాస్తవమేనని, అంతర్జాతీయ మార్కెట్‌లో దూది ధరల ప్రభావం స్థానిక మార్కెట్‌పై చూపి నట్లు వ్యాపారులు తెలియజేశారని అన్నారు. పత్తి ధరలు తగ్గుతుండడంతో ప్రభుత్వం అప్రమత్తమై ఈనెల 21 నుంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా పత్తి కనీస మద్దతు ధర రూ.8110తో కొనుగోలుకు సన్నద్ధమైందన్నారు. పంట ఉత్పత్తుల విక్రయాలకు మార్కె ట్ కమిటీకి రైతులు భారీగా పత్తిని తీసుకొస్తున్నారని టెండర్లు కూడా ఆలస్యం అవుతుందన్నారు. ఉదయం రైతులు 10:30 లోపు మార్కెట్ కమిటీకి వాహనాల్లో తీసుకొచ్చిన పత్తిని మాత్రమే పేర్లతో రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ఆలస్యం అయిన వాటికి మరు సటి రోజు టెండర్లు ఉం టాయన్నారు. వ్యాపారులు మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు పత్తిని బిడ్డింగ్ దాఖలు పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో సహాయ కార్యదర్శి శాంత కుమార్ సూపర్‌వైజర్లు బాషా, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర అమలు చేయాలి

● రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు


మార్కెట్ యార్డ్ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

ఆదోని అగ్రికల్చర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పత్తి, వేరుశనగ దిగుబడులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర అమలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద రైతు సంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వారం రోజులుగా పత్తి, వేరుశనగ దిగుబ డులకు వ్యాపారులు సిండికేట్‌గా మారి భారీగా ధరలు తగ్గించారని ఆరోపించారు. తగ్గిన ధరలతో రైతులు పంట సాగుకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు రాక వడ్డీలకే సరిపోతున్నాయని అన్నారు. సీసీఐ, మార్కెఫెడ్‌లు కనీస మద్దతు ధరతో కొను గోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. పధాని మోదీ అమెరికా ప్రభుత్వం ఒత్తిడికి లోనై పత్తి దిగుమతి అవుతుం దన్నారు. టెక్స్టైల్ కంపేనీలు ఎగుమతి దేశాలు లాభపడుతున్నాయని అన్నారు. దుకాణదారులు రైతులు తీసుకున్న అప్పులకు అధిక వడ్డీతో పాటు తూకాల్లో కొంతమంది మో సం చేస్తున్నారని వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోవిందుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న, ఈరన్న, వీరేష్, బాషా, హనుమంతు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

హామీని నిలబెట్టుకోలేని ప్రధాని మోదీ

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు రామచంద్రయ్య


మాట్లాడుతున్న రామచంద్రయ్య

పత్తికొండ టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తిరుపతి వెంకన్న సాక్షిగా ఏపీ విభజన హామీలతో పాటు ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని దేశ ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌లో ఏ ముఖం పెట్టుకుని పర్యటిస్తారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రామచంద్రయ్య ప్రశ్నించారు. మంగళవారం స్థానిక సీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయాక తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తామని, వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం లాంటి అనేక వాగ్దానాలు దేశ ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇంతవరకు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఈనెల 15న తలపెట్టిన మోదీ గోబ్యాక్ నిరసనల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి భీమలింగప్ప, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజాసాహెబ్, మండల కార్యదర్శి కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లండి

● మంత్రి సవితకు కురువ సంఘం నాయకుల వినతి


మంత్రి సవితకు వినతి పత్రం ఇస్తున్న కురువ సంఘం నాయకులు

ఆలూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో జరుగుతున్న జాప్యంపై ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని మంగళవారం ఆలూరుకు వచ్చిన రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికు కురువ సంఘం నాయ కులు వినతి పత్రం అందించారు. తాలూకా కన్వీనర్ కౌడికి రాజు, ప్రధాన కార్యదర్శి పెద్దహ్యేట మల్లయ్య మాట్లాడుతూ మాదాసి, మాదారి కురువ వర్గానికి ఎస్సీ కుల సర్టిఫికెట్ జారీ విషయంలో రెవెన్యూశాఖల నుంచి జరుగుతున్న జాప్యం తొలగించి, తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కొందరు అధికా రులు మాదాసి, మాదారి కురువ వర్గానికి చెందిన అభ్యర్థు లకు ఎలాంటి విచారణ లేకుండా కుల సర్టిఫికెట్‌లు జారీ చేస్తున్నారన్నారు. దీంతో విద్య, ఉద్యోగ, ప్రభుత్వ పథకాల్లో నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు రంగన్న, హనుమప్ప, బెల్లం రాజు, ఎండీహళ్లి సర్పంచ్ సుధా కర్, శ్రీధర్, శరణ, మాజీ సర్పంచ్ దేవేంద్ర, లింగమూర్తి పాల్గొన్నారు.

మోదీ పర్యటనను విజయవంతం చేద్దాం

మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కర్నూలులో గురువారం జరగనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఎమ్మెల్యే పార్థసారథి, జనసేన పార్టీ ఇన్ చార్జి మల్లప్ప పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ కూటమి నాయకుల కీలక సమావేశం నిర్వహించారు. నియో జకవర్గం నుంచి భారీగా ప్రజలను సభకు తరలించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావే శంలో మీనాక్షినాయుడు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు రవాణా, భోజన వసతి ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు తెలిపారు. గురు వారం ఉదయం 7 గంటలకు నియోజకవర్గంలోని అన్ని కూట మి నాయకులు, కార్యకర్తలు తమకు కేటాయించిన వాహ నాల్లో బయలుదేరాలన్నారు. మార్గమధ్యలో ఆరేకల్ గ్రామ సమీపంలో టిఫిన్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు శివప్ప, జనసేన పట్టణాధ్యక్షుడు వేణువర్మ, రామస్వామి, యువ నాయకులు భూపాల్‌చౌదరి, మారుతీనా యుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చౌదరి పాల్గొన్నారు.

● కర్నూలులో గురువా రం జరిగే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బహి రంగ సభను జయప్రదం చేద్దామని టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. మంగళవారం మె విలేకరులతో మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రోగ్రాంలో మోదీతోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా జీఎస్టీపై అవగాహన, ఆర్థికాభివృద్ధిలో ప్రజల పాత్ర గురించి సందేశం ఇస్తారన్నారు. ప్రజలు, వ్యాపారవేత్తలు పాల్గొనాలని కోరారు.

మద్దికెర: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలని జడ్పీటీసీ మాజీ సభ్యుడు జమేదార్ రాజన్న యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్.లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మద్దికెర మండలం నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలను తరలించడానికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో 26 వాహనాలు ఏర్పాటు చేయించారన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లి బహిరంగ సభను జయప్రదం చేద్దామన్నారు. సమావేశంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గడ్డం రామాంజులు, గొడుగు సతీష్ కుమార్, మీసేవ భీమరాజు, గుడి ఎల్లప్ప, చంద్ర, బాష, జంబో గిడ్డయ్య తదితరులున్నారు.

పత్తికొండ టౌన్: ఈనెల 16న కర్నూలుకు రానున్న దేశ ప్రధాని నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గోవర్ధన్‌నాయుడు, మండలాధ్యక్షుడు కరణం నరేష్ కోరారు. మంగళవారం స్థానిక శారదా వృద్ధాశ్రమంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తొలిసారిగా కర్నూలు జిల్లాకు వస్తున్న మోదీ పర్యటనను జయప్రదం చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పూనా మల్లికార్జున, దండి మల్లికార్జున, రామాంజనేయులు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: కర్నూలులో జరిగే ప్రధాన మంత్రి మోదీ సూపర్ జీఎస్టీ 2.0 సభను విజయవంతం చేయాలని మారెళ్ల సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడు వైపీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో మండలం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ సభకు తరలి రావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సు కోసం జీఎస్టీని తగ్గించారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



మాట్లాడుతున్న టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ


మద్దికెరలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

సమస్యల పరిష్కారానికి పోరాడాలి

పత్తికొండ టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి సురేంద్ర, సీఐటీయూ మండల కార్యదర్శి రవిచంద్ర కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జ్యోష్ణ, కార్యదర్శిగా విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా సోమేష్, సహాయ కార్యదర్శిగా శివ, పలువురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి

క్రిష్ణగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలికలు, మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ అలంకొండ నబిసాహెబ్ అన్నారు. రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా క్రిష్ణగిరి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వెల్దుర్తి, క్రిష్ణగిరి అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తృణధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు తినడంతో మంచి ఆరోగ్యం పొందవచ్చన్నారు. బాలికలు, బాలింతలకోసం అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణాపురం దామోదర్ నాయుడు, నాయకులు కటారుకొండ మర్రి శ్రీరాములు, మాదాపురం గురుస్వామి, బోయ బొంతిరాళ్ల మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం


రవితేజ (ఫైల్)

వెల్దుర్తి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన లద్దగిరి రోడ్డులో మంగళవారం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. మండలంలోని రామళ్లకోట గ్రామానికి చెందిన ఉప్పరి రవితేజ (23)తన సొంత పని నిమిత్తం మంగళవారం తెల్లవారుజామున కోడుమూరుకు స్నేహితుడితో కలిసి బైక్‌పై బయలుదేరాడు. వెల్దుర్తి దాటిన తరువాత లద్దగిరి రోడ్డులో నార్లాపురం క్రాస్ వద్ద ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని కారు ఢీకొనడంతో రవితేజ అక్కడికక్కడే మృతి చెందాడు. స్నేహితుడి మాసుమ్‌బాషాకు స్వల్ప గాయాలయ్యాయి. స్నేహితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఆటోను ఢీకొన్న ఐచర్

● ఏడుగురి వ్యక్తులకు గాయాలు

వెల్దుర్తి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఐచర్ వాహనం ఢీ కొన్న ఘటనలో ఏడుగురి వ్యక్తులకు గాయాలైన ఘటన వెల్దుర్తి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు..క్రిష్ణగిరి మండలం అమకతాడు గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు నన్నూరు సభాస్థలి జరిగే పనుల నిమిత్తం పీటీఆర్ కంపెనీ తరుపున ఆటోలో బయలుదేరారు. మంగళవారం ఉదయం మదార్‌పురం గ్రామ హైవేలో వీరు ప్రయాణిస్తున్న ఆటోను వెనుకవైపు నుంచి ఐచర్ వాహనం ఢీ కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న నాగేశ్వరరావు(డ్రైవర్), తలారి గోపాల్, మిన్నెల్ల, కోటేశ్వరరావు, చింతకాయల వెంకటేశ్వర్లు, గంపనెత్తి రాముడుకు గాయాలయ్యాయి. వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జ్వరంతో చిన్నారి మృతి

పత్తికొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జ్వరంతో బాధపడుతూ చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన పత్తికొండ పట్టణంలో మంగళవారం చోటు చేసుకున్నది. పట్టణంలోని కొండగేరి ప్రాంతానికి చెందిన రవి, శ్రీలక్ష్మిల కూతురు కావ్యశ్రీ (8) స్థానికంగా 3వతరగతి చదువుతుంది. నాలుగురోజులుగా జ్వరం వస్తుండడంతో స్థానికంగా ఆసుపత్రి కి తీసుకెళ్లారు. వైద్యుడు ఇచ్చిన మాత్రలను వాడారు. ఆసోమవారం రాత్రి కావ్యశ్రీకి జ్వరం అధికం కావడంతో అపస్మారక స్థితికి చేరుకోవడంతో కర్నూలులోని ఓఆసుపత్రిలో చేర్చారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది.

రాష్ట్రస్థాయి పోటీలకు మంత్రాలయం జడ్పీ పాఠశాల విద్యార్థులు


క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

మంత్రాలయం, అక్టోబరు 14 (ఆంధ్ర జ్యోతి): మంత్రాలయం జడ్పు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం విజోభరావు, ఫిజికల్ డైరెక్టర్లు రవీంద్ర, నరసింహరాజులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ అండర్-14, 17 జిల్లా స్థాయి బాలబాలికల ఫుట్‌బాల్ పోటీల్లో 8వ తరగతి చదువుతున్న నందిని, శాంతి, ఖాజా 10వ తరగతి చదుతున్న విద్యార్థులు రాధమ్మ, శైలజ, రామనాయుడు, రాజశేఖర్‌లు విశేష ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయికి 7 మంది విద్యార్థులు ఎంపిక కావడంపట్ల మంత్రాలయానికి గుర్తింపు వచ్చిందని కొనియాడారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మరింత ఉత్సాహంతో ఆడాలని కోరారు. ఈకార్యక్రమంలో గోట్ల చంద్రశేఖర్, బసవరాజు, వీరేష్‌రావు, హరి, సుల్తానా, ధనుంజయ, లక్ష్మీదేవి, యశోద అభినందించారు.

'వైసీపీ హయాంలోనే నాసిరకం మద్యం'


ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు, బీవీ జయనాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యంతో అమాయకుల ప్రాణాలు హరించిందని కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో కర్నూలలో జరిగే ప్రధాని మోదీ సభకు జనసమీకరణపై స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డితో పరిశీలకులుగా వచ్చిన కొవ్వూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు చర్చించారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు విలేఖరులతో మట్లాడుతూ గతంలో మద్య నిషేధం చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ దానికి భిన్నంగా నాసిరకం బ్రాండ్లను తీసుకొచ్చి వైసీపీ పార్టీకి చెందిన మంత్రులు, నాయకులు, కార్యకర్తలు సొంతంగా తయారు చేయించారన్నారు. మద్యం విక్రయాలు ఫోన్‌పేలు, గూగూల్ పేలు ద్వారా జరిగితే ఎక్కడ దొరికి పోతామోనని నగదు రూపంలో లావాదేవీలు చేశారన్నారు. ఈ డబ్బుంతా నేరుగా తాడేపల్లికి తరలించారన్నారు. ఈ అక్రమాలపై ప్రభుత్వం దర్యాప్తు చేస్తోందని ఒక్కోక్కరు అరెస్టు అవుతున్నారన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రాంతాల వారీగా అభివృద్ధి చేస్తోంది ఎమ్మెల్యే బీవీ

వైసీపీ ప్రభుత్వ హాయంలో ప్రాంతాల మద్య చిచ్చుపెడితే.. నేడు కూటమి ప్రభుత్వం అధికార వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తోందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. మాజీ సీఎం జగన్ రాజధాని అమరావతిని రాజకీయం చేసి ప్రజలను రైతులను మోసం చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధిని విస్మరించిందన్నారు. అయితే తమ ప్రభుత్వంలో రాయలసీమలో పారిశ్రామిక నోడ్ల ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రధాని మోది రాష్ట్రానికి ఇప్పటికే అనేక వరాలిచ్చారని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రధాని సభకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల మందికి పైగా తరలుతున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ ఇంటిదగ్గర ఏర్పాటు చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, నాయకులు తిరుపతయ్య నాయుడు, మాచాని మహేష్, మురళీ నాయుడు, అంజిలు పాల్గొన్నారు.

పేదలు లేని మంత్రాలయంగా తీర్చిదిద్దాలి

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి


రాఘవేంద్రరెడ్డిని కలిసిన నియోజకవర్గ ప్లానింగ్ అధికారి రాజు

మంత్రాలయం, అక్టోబరు 14(ఆంధ్ర జ్యోతి): వెనకబడిన మంత్రాలయం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మాధవరం తన నివాసంలో నియోజకవర్గ ప్లా నింగ్ అధికారి రాజు కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడారు. నాలుగు మండలాలైన మంత్రాలయం, కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు మండలాల్లో వ్యవసాయం,పశువైద్యం,పరిశ్రమలు,విద్య,వైద్య,ఆరోగ్య రంగాల్లో వెనకపడిన తనాన్ని రూపుమాపి అభివృద్ధి దిశలో నడిపించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రణాళికబద్ధంగా సర్వేలు చేపట్టి పేదరికాన్ని నిర్మూలించాలని సూచించారు. సమావేశంలో టీడీపీ నాయకులు, మంచాల సింగిల్ విండో అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, రాకేష్‌రెడ్డి,రాజారెడ్డి, రామకృష్ణ, బొజ్జప్ప, చాకలి రాఘవేంద్ర, విజయ్‌కుమార్, నరసింహులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సర్పంచ్ భీమయ్య

మంత్రాలయం,అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా హెలిప్యాడ్ మైదానంలో రాంపురం రెడ్డిసోదరులు ఆధ్వర్యంలో భీమాయూత్ ఏర్పాటు చేసిన నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రాలయం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య మంగళవారం ప్రారంభించారు. తెల్లబండ్ల భీమయ్య, గుడికల్లు మారెప్పలను క్రీడాకారులు సన్మానించారు. మొదటి బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, ట్రోఫీలను అందిస్తారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు బాలు, ఈశ్వర్, నాయకులు మజ్జిగ బొజ్జప్ప, రామన్న, గొల్లశివ పాల్గొన్నారు.

రూ. లక్ష విరాళం

మంత్రాలయం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి రాజమండ్రికి చెందిన జనార్ధన్ రెడ్డి అనేభక్తుడు రూ. లక్ష అన్నదానంకు విరాళంగా ఇచ్చినట్లు మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి,సురేష్ కోణాపూర్ లు తెలిపారు. మంగళవారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని రూ. లక్ష నగదు రూపంలో విరా ళం ఇచ్చినట్లు తెలిపారు.విరాళం ఇచ్చిన దాత కుటుంబానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు రాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం,ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో అనంత పురాణిక్, జేపీ స్వామి, నరసింహ దేశాయ్,గిరిధర్, శ్రీపాధ ఆచార్ పాల్గొన్నారు.

మోదీసభను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న ఎంపీడీవో నూర్జహాన్


మాట్లాడుతున్న టీడీపి రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి

మంత్రాలయం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టీవల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగిందని మోదీసభకు భారీ ఎత్తున ప్రజలను తీసుకెళ్లి విజయవంతం చేద్దాం అని మంత్రాలయం, పెద్దకడబూరు ఎంపీడీవోలు నూర్జహాన్, ప్రభావతిదేవి లు అన్నారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో జీఎస్టీ తగ్గింపు ధరలపై ప్రజలకు అవగాహనతో పాటు ఆయా గ్రామాల నుంచి ప్రజలను 17 బస్సుల్లో సురక్షితంగా తీసుకెళ్లి గమ్యం చేరే వరకు బాధ్యతలపై సదస్సు నిర్వహించారు. ఉపాధి, వెలుగు ఏపీవో, ఏపీఎం ఆధ్వర్యంలో లైనింగ్ అధికారులు భోజనం, నీరు, అల్పాహారం, పండ్లు అందించాలని సూచించారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు బెస్త పవన్‌కుమార్, ఎంపీటీసీ మేకల వెంకటేష్, డిప్యూటీ ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, ఏపీఎం రాజశేఖర్, ఏపీవో భక్తవత్సలం, వెలుగు కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమిత్రమ్మ, గ్రామ కార్యదర్శులు వేణుగోపాల్, స్వామినాథన్, ఇస్రత్‌భాషా, లక్ష్మీదేవి, మహేష్, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల నుంచి వెలుగు, ఉపాధి సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు: కర్నూలు జిల్లాలో జరిగే ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేయాలని టీడీపి రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దకడబూరులోని ఎన్ఆర్‌కేఆర్ ఫామ్ హౌస్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జీఎస్టీ 2.0 పేరుతో దేశంలోనే మొదటి ప్రధాని మోదీ పర్యటన అన్నారు. కర్నూలులోనే రాగమయూరి దగ్గర జరిగే సభకు రాష్ట్ర సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నారన్నారు. కూటమి నాయకులు పాల్గొనే సభకు మండలం నుంచి వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కూటమి కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు మల్లికార్జున, సింగల్ విండో చైర్మన్ మీసేవ ఆంజినేయ, కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బోగ్గుల తిక్కన్న, యంజీ నరసన్న, మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజినేయులు, వీరేష్ గౌడ్, దాసప రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

రాఘవేంద్రుడి సన్నిధిలో ప్రముఖులు


శ్రీమఠంలో గోపాలపురం ఎమ్యెల్యే వెంకటరాజు

మంత్రాలయం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ శివానందా,తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, బెంగుళూరు ఎస్పీ టీపీ శివకుమార్ మంగళవారం వేర్వేరు సమయాల్లో రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. వీరికి మహాముఖ ద్వారం వద్ద మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంటేష్ జోషి, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహామూర్తి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట ఏఏఓ మాధవశెట్టి, అనంతస్వామి, ప్రకాశ్ ఆచార్, అనంతపురాణిక్ పవన్‌ఆచార్, వ్యాసరాజార్, జయతీర్థ ఆచార్, మల్లికార్జున స్వామి,రంగస్వామి తదితరులు పాల్గోన్నారు.

రాఘవరాయుడికి, మంచాలమ్మకు విశేష పంచామృతాభిషేకం

మంత్రాలయం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): వేద పండితుల మంత్రోచ్చారణాలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి విశేష పుష్పాంకరణ, మంచాలమ్మ దేవతకు విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. గురువారం అశ్వయుజ కార్తిక అష్టమి శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మఠం పండితులు బృందావనానికి, గ్రామ దేవత మంచాలమ్మకు సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు.

బంకులు ఎప్పుడు తొలగిస్తారు?


సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మహేంద్రబాబు

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వీవర్స్ కాలనీ మైదానంలో అక్రమంగా ఏర్పాటు చేసిన బంకులను తొలగించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక న్యూడెమొక్రసి కార్యాలయంలో మహేంద్రబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో వీవర్స్ కాలనీ మైదానంలో అక్రమంగా ఏర్పాటు చేసిన బంకులను తొలగించి, అవినీతికి పాల్పడిన మున్సిపల్ అధికారుల చిట్టా బయట పెడుతానని సవాల్ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఇప్పటికి తొలగించలేకపోయారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయం నుంచి అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను తొలగిస్తామని మునిసిపల్ అధికారులు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి వాటిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. తక్షణమే బంకులు తొలగించాలని లేని పక్షంలో దశలవారిగా ఉద్యమాలు చే పడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ, గోవర్ధన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.